క్లుప్తంగా

హైమాస్ట్ లైట్ల ప్రారంభం



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలో హైమాస్ట్ లైట్లను బీజేపీ కార్యదర్శి నక్క రాజేశ్వర్ శనివారం ప్రారంభించారు. లైట్ల ఏర్పాటుకు ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధులు మంజూరు చేశారని ఆయన తెలిపారు. నాయకులు బెల్దారి బొర్రన్న, పెద్ద బాలయ్య, గంగాధర్, వెంకన్న, వినయ్, గంగాధర్, సాయిలు, శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉదారత చాటుకున్న చింత శ్రీనివాస్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్ : మండలంలోని మూడో డివిజన్ గూపన్‌పల్లి గ్రామంలోని బీజేపీ పార్టీ సీనియర్ నాయకుడు చింత శ్రీనివాస్‌రెడ్డి రాఖీ పౌర్ణమి సందర్భంగా ఉదారత చాటుకున్నాడు. తన తల్లి నర్సమ్మ జ్ఞాపకార్థం మేరకు శనివారం నుంచి గ్రామంలో జన్మించిన ప్రతి ఆడ బిడ్డకు తనవంతు సహాయంగా రూ. 5116 ఇస్తానని ప్రకటించారు.

ధర్నాను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని సోమవారం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని వెంటనే కేంద్రం ఆమోదించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు పెద్ది వెంకట్‌రాములు, వెంకటేష్, శంకర్ గౌడ్, జంగం గంగాధర్, బెజుగం సుజాత, సన్నేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును బాగు చేయరూ!



సిరికొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి రోడ్డు సరిగా లేక భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డును బాగు చేయాలని వారు కోరుతున్నారు. తూంపల్లి పరిధిలోని కొత్త తిరుపతి ఎదురుకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం దట్టమైన అడవుల్లో కొలువై ఉంది. తూంపల్లి నుంచి పాకాలకు వెళ్లే ప్రధాన రహదారి నుంచి అడవుల్లో ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. ఆ రహదారి నుంచి ఆలయం వరకు కేవలం మట్టి రోడ్డు మాత్రమే ఉంది. 1990ల్లో ఇక్కడ ఆలయం ఏర్పాటైంది. అప్పటి నుంచి రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతునే ఉంది. ప్రతి శనివారం ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అన్నసత్రం నిర్వహిస్తారు. నిజామాబాద్–1 డిపో నుండి ప్రతి శనివారం ఆలయం వరకు ఉదయం, సాయంత్రం బస్సు నడుస్తుంది. ఆలయానికి వెళ్లడానికి కేవలం మట్టి రోడ్డు మాత్రమే ఉండటంతో వానకాలంలో వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారుతోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సివస్తోంది. ఆలయం వరకు తారు రోడ్డును నిర్మించాలని భక్తులు కోరుతున్నారు.

వైభవంగా గిరిప్రదక్షిణ ప్రారంభం

బాల్కొండ: బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామ శివారులో గల రంగనాథుని ఆలయం వద్ద గిరి ప్రదక్షిణ ఉత్సవాలను శనివారం వైభవంగా ప్రారంభించారు. రంగనాథుని ఆలయం వద్ద ఇ న్నాళ్లుగా గుట్ట చుట్టూ మార్గం లేదు. దీంతో గ్రామస్తులు, భక్తులు కలిసి కొండ చుట్టు మార్గం ఏర్పాటు చేశారు. ఈదారిని పండితుల వేదామంత్రోచ్ఛరణాల మధ్య ప్రారంభించారు. ఈసందర్భంగా భ క్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	101,600	వెండి(కిలో)	1,21,000
22 క్యారెట్స్	93,795	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	60	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	50	90
బీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	100	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	80
మెంతికూర	40	80	చామగడ్డ	40	80
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	30	60
పుదీనా	30	60	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	90			

–సుభాష్‌నగర్

మనమంతా దేశానికి రక్షగా నిలవాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్
- ఘనంగా రాఖీ వేడుకలు

సాక్షి, నెట్ వర్క్ : అన్న చెల్లికి.. అక్క తమ్ముడికి రక్షగా ఉంటూ మనమంతా ఈ దేశానికి, భరతమాతకు రక్షగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నగరంలోని బీజేపీ కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణతోపాటు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశం సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయమని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మన దేశంలోనే సోదరభావానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు పంచరెడ్డి ప్రవళిక, మహిళా నాయకులు మమత, ఇందిరా, సుమిత్ర, హేమలత, వనిత, జ్యోతి, వరలక్ష్మి, నాయకులు న్యాలం రాజు, నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అక్కా చెల్లెలు, అన్నా దమ్ముల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుంది. శనివారం నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు తమ అన్నాదమ్ములకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. అనంతరం ఆశీర్వాదం తీసుకున్నారు. సోదరీమణులకు సోదరులు కానుకలు ఇచ్చారు. పద్మశాలీలు మార్కండేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాత జంధ్యాలను తొలగించి, కొత్త జంధ్యాలను ధరించారు. జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ జోన్‌లోని సర్కిల్4ఏలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు 100 రోజుల పారిశుధ్య కార్యక్రమాలు అని ముద్రించిన రాఖీలు తయారుచేయించారు. మహిళా కార్మికులు తమతో పాటు పనులు చేసే పురుషులకు రాఖీలు కట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ షాదుల్లా హుస్సేన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి మత సామరస్యాన్ని చాటారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్‌కు ఆయన సోదరి భావన ఆర్యనగర్‌లోని ఆయన నివాసంలో రాఖీ కట్టింది. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌కు బ్రహ్మకుమారీస్ రాఖీలు కట్టారు.



మోపాల్‌లో యోగా కమిటీ ఆధ్వర్యంలో చెట్ల ఆకులతో రక్షాబంధనం ఆర్ట్ రూపొందించిన చిన్నారులు



నగరంలో సోదరుడు లోక ప్రవీణ్‌రెడ్డికి రాఖీ కడుతున్న ఇందల్వాయి మాజీ జెడ్పీటీసీ సుమనారెడ్డి



ఘన్‌పూర్‌లో.. పద్మశాలీ సంఘం సభ్యులు



దుబ్బాకలో పూజలు చేస్తున్న పద్మశాలీలు



విపుల్‌గౌడ్‌కు రాఖీ కడుతున్న సోదరి



దిలీప్‌కుమార్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీ



100 రోజుల పారిశుధ్య పనుల పేరుతో ముద్రించిన రాఖీలు



శానిటరీ ఎస్ఐ ప్రశాంత్‌కు రాఖీలు కడుతున్న పారిశుధ్య కార్మికులు



ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు రాఖీ కడుతున్న పంచరెడ్డి ప్రవళిక



మానవతసదన్‌లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావుకు రాఖీ కడుతున్న పిల్లలు

ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

- జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు
- ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

డిచ్‌పల్లి: ఆదివాసీలు చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రాణించాలని జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో దాదన్నగారి విఠల్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల్ జంగల్ జమీన్ అనే నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు కొమురం భీమ్ అని అన్నారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా సాయం కోసం ఎవరు వచ్చినా వారికి తప్పకుడా చేతనైన సహాయం చేస్తానన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నాగారావ్ మాట్లాడుతూ.. ఎస్టీ ల కోసం తెలంగాణ యూనివర్సిటీ లో బాలురు, బాలికల కు వేర్వేరుగా హాస్టల్స్ మంజూరైనట్లు తెలిపారు. ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల రాంచందర్ మాట్లాడుతూ.. కొన్ని జిల్లాలలో కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లో ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో సాయన్న, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్, సిరికొండ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ రవి, ఆదివాసీ నాయక్‌పోడ్ ప్రతినిదులు వాసరి సాయినాథ్, దాత్రి అంజయ్య, సాయిలు, శ్రీనివాస్, అశోక్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండల వ్యాప్తంగా శనివారం ప్రపంచ ఆదివాసీ నాయక్‌పోడ్ దిన్సోతవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీనాయక్‌పోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్ కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీ జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్‌పోడ్ నాయకులు సాగర్, శేఖర్, కృష్ణ, అరుణ్, బాలయ్య, రాంచందర్, శ్రీకర్, దాసు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌నాగారం: జిల్లా కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగరంలోని వినాయకనగర్‌లో కొమరం భీం విగ్రహనికి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, నాయకులు, బాజిరెడ్డి జగన్, జిల్లా డీటీడబ్ల్యూవో అధికారి నాగారావు, జిల్లా ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం అధ్యక్షులు గాండ్ల రామచందర్, గౌరవ అధ్యక్షులు బండారి భోజన్న, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సాయన్న, ధాత్రి అంజయ్య,శానం పవన్ కుమార్, జిల్లా అధికారి ప్రతినిధి పుట్ట దుర్గ మల్లేష్, కొండ శ్రీనివాస్ తౌడ, చిన్న విఠల్ , కొండూరు మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ అన్నం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ఘన్‌పూర్ లో జెండా ఆవిష్కరించిన ఆదివాసీ నాయక్‌పోడ్ సంఘం నాయకులు



నగరంలో ఆదివాసీ నాయక్‌పోడ్ ఆధ్వర్యంలో..

జెండా బాలాజీ ఆలయంలో ప్రత్యేక పూజలు



జెండా బాలాజీ ఆలయంలో వేంకటేశ్వర కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నిజామాబాద్ రూరల్ : నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో వేంకటేశ్వర స్వామి వారి శ్రవణా నక్షత్రం, శనివారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ప్రతి మాసంలో శ్రవణా నక్షత్రం రోజున ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ చైర్మన్ లవంగ ప్రమోద్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి జి. వేణు ఆలయ ధర్మకర్తలు శ్రీమంత లక్ష్మణ్, కొర్వ రాజకుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ కుమార్, తదితరులున్నారు.

పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): నగరంలోని వినాయకనగర్ శ్రీమహాలక్ష్మీ పద్మశాలీ సంఘం 46వ తర్ప నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం సంఘం భవనంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా బత్తుల అశోక్, ప్రధాన కార్యదర్శిగా అప్పన్నగారి వెంకటేశం, కోశాధికారిగా చాట్ల రవీందర్ ప్రమాణ స్వీకారం చేశారు. తర్ప మాజీ అధ్యక్షులు గుజ్జేటి వెంకటనర్సయ్య, కొండ గంగచరణ్, గౌరవ అధ్యక్షుడు చిలుక జగదీశ్, మాజీ ప్రధాన కార్యదర్శి క్యాతం గంగాధర్‌లు నూతన కార్యవర్గ సభ్యులను శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. బింగి ప్రకాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వర్, బైస కృష్ణ, బిల్ల నారాయణ, శ్యాం, పద్మ శ్రీకాంత్, మధు, కుందెన్ తులసీదాస్, భూమేశ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో...

సిరికొండ: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా దాసరి మారుతి, ఉపాధ్యక్షుడిగా లోకం ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా దాసరి నరేష్, కోశాధికారిగా మురళి, సలహాదారులుగా భోజన్న, దోమల గంగాధర్, గోస్కొండ గంగాధర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో రాఖీ వేడుకలను నిర్వహించారు. సభ్యులు నారాయణ, కిరణ్, దేవయ్య, శశాంక్, గోవర్ధన్, భరత్, రాజు, సతీష్ పాల్గొన్నారు.



నగరంలోని శ్రీమహాలక్ష్మీ పద్మశాలి సంఘం తర్ప నంబర్ 46 నూతన కార్యవర్గ సభ్యులు



సిరికొండలో ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

రెంజల్/రుద్రూర్: నూతన పట్టాపాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని రెంజల్ ఇన్‌చార్జి వ్యవసాయాధికారి సిద్ధి రామేశ్వర్, పోతంగల్, కోటగిరి వ్యవసాయాధికారులు నిశిత, రాజు తెలిపారు. ఈఏడాది జూన్ 6వ తేదీ లోపు కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 12వ తేదీలోపు రైతువేదికల్లో దరఖాస్తులు అందజేయాలని కోరారు. దరఖాస్తుతో పాటు రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జతపరచాలని సూచించారు. నామినీలో మార్పులు, చేర్పులకు క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లో సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

మాక్లూర్: మండలంలో గుత్ప గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండల యూత్ అధ్యక్షుడు సిరికొండ మ హేష్, అధ్యక్షుడు నీలగిరి శ్రీనివాస్‌లు శనివారం అందజేశారు. వంజరి నాగన్నకు రూ. 17వేలు, బ్యాగరి రవితేజకు రూ. 21 వేలు మంజూరుకావడంతో సంబంధిత చెక్కులను బాధితులకు వారు అందించారు.ధర్మయ్య,భాస్కర్,నర్సారెడ్డి,వెంకటేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండలో గల స్వయంభూ శిలాతీర్థ వేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. పల్లకీసేవతో ఊరేగించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు నర్సారెడ్డి, బొజ్జ సంజీవ్, వేముల భూమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో భక్తుల సందడి



బోధన్: శ్రావణ మాస శనివారం, రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని శనివారం ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారులోని లక్ష్మీ నర్సింహ స్వామి ఆలయంలో భక్తులు రద్దీ నెలకొంది. ఆలయ ప్రాంగణంలోని అష్టముఖ కొ నేరులో భక్తులు స్నానమాచరించి స్వామి వా రిని దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవదాయ ధర్మదాయ శాఖ, ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పా ట్లు చేసింది.

చోరుల బెడద

- రూరల్ మండలంలో నామమాత్రంగా సీసీ కెమెరాలు
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- ముందుకు రాని గ్రామ అభివృద్ధి కమిటీలు


నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలో చోరుల బెడద నెలకొంది. మండలంలో 19 గ్రామాలు ఉండగా గూపన్‌పల్లి, కేశాపూర్, ముబారక్‌నగర్, కాలూరు, గ్రామాల్లో గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు బిగించారు. మిగితా గ్రామాల్లో సీసీ కెమెరాలు లేవు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడుతున్నాయి. పోలీసుల మూడో కన్నుగా భావించే సీసీ కెమెరాలు నేరాల నియంత్రణ, క్లిష్టమైన కేసుల చేధనలో ఎంతగానో ఉపయోగపడుతాయి. సీసీ కెమెరాల ఏర్పాటుకు మండలంలోని గ్రామ అభివృద్ధి కమిటీలు ముందుకు రాకపోవడంతో వాటిని అమర్చలేక పోతున్నారు.

ప్రత్యేక అవగాహన

మండలంలోని పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు బిగించుకోవాలని రూరల్ ఎస్‌హెచ్‌వో మహ్మద్ ఆరీఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో కాకుండా విలీన డివిజన్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చోరీలు జరుగకుండా ఉంటాయి. నగరంలోని ముబారక్ నగర్‌లో ఇటీవల ఓ అపార్ట్‌మెంట్‌లోని ఇంట్లో గుర్తు తెలియని దుండుగులు రూ. 20,000 నగదు, 8గ్రాములు బంగారం చోరీ చేశారు.

సీసీల ఆధారంగా నిందితుల పట్టివేత

- గత కొన్ని రోజుల కిందట ఇటీవల గంగాస్థాన్‌లో ఒకరి ఇంట్లో 27 తులాల బంగారం చోరీ కాగా, సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు నేరస్తులను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు.
- కేశాపూర్ గ్రామ శివారులోని మహాలక్ష్మీ మందిరంలో గత నెలలో అమ్మవారి హుండీ తో పాటు పంచాలోహ విగ్రహం , నల్లపూసల దండను చోరీ చేశారు. గ్రామంలోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడు పట్టుబడ్డారు.



ముబారక్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లోని ఇంట్లో చెల్లాచెదురుగా పడిన వస్తువులు (ఫైల్)

100 మంది పోలీసులతో సమానం

ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నాం. గ్రామస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.

– మహ్మద్ ఆరీఫ్, రూరల్ ఎస్‌హెచ్‌వో